సూర్య
నేటి దినపత్రిక
17 వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,30 ఏప్రిల్ 2024

టిడిపి అభ్యర్థి రఘురామకృష్ణంరాజు ఎన్నికల విస్తృత ప్రచారం

ఉండి,మేజర్‌న్యూస్: ఉండి మండలంలో ఉండి, వెలివర్రు, చిలుకూరు, మహాదేవపట్నం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో జనసేన, బీజేపీ బలపరిచిన ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణ రాజు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో ఆయనకు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు రఘురామ కృష్ణంరాజు చెప్పిన టిడిపి మేనిఫెస్టో లోని విషయాలను శ్రద్ధగా ఆలోచించారు.కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు , జనసేన పార్టీ ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ముద్దర బోయిన

నూజివీడు,మేజర్‌న్యూస్ : నూజివీడు తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థి,మాజీ శాసనసభ్యులు ముద్ర బోయిన వెంకటేశ్వరరావు సోమవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిశారు.నందికొట్కూరు వద్ద బస్సులో చంద్రబాబు నాయుడుని ముద్రబోయిన వెంకటేశ్వరరావు తన అనుచరులతో కలిశారు. వీరందరికీ చంద్రబాబు నాయుడు దిశ నిర్దేశం చేశారు. ఎన్నికలలో విజయానికి ఏ విధంగా పని చేయాలి అనేదానిపై వీరికి పలు సూచనలు చేశారు. నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, బిసి నాయకులు కొండా మంగయ్య చంద్రబాబు నాయుడుకి పాదాభివందనం చేసి తనను ఆశీర్వదించాలని కోరారు. విజయం మనదే మీరంతా ధీమాగా పార్టీ విజయానికి పనిచేయాలని చంద్రబాబు నాయుడు సూచించారు. అంతకుముందు నూజివీడులో ముద్రబోయిన వెంకటేశ్వరరావు తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించు కున్నారు. అనంతరం తన ముఖ్య అనుచరులతో కలిసి చంద్రబాబుకు వెళ్లారు.

కొట్టు కోట, జగన్ అవినీతి సామ్రాజ్యం త్వరలో అంతం

అందరినీ ఆదుకునే బొలిశెట్టి, ఎంపీ అభ్యర్థి వర్మను గెలిపించండి .. జనసేన అధినేత పవన్ కళ్యాణ్

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: '2014లో కొట్టు సత్యనారాయణ నన్ను టికెట్ ఇప్పించమన్నారు ఆ సమయంలో పైడికొండ మాణిక్యాలరావుకి సీటు వెళ్లిపోయింది. నేను టిక్కెట్ ఇప్పించలేకపోయానని నాపై బాగా కోపం పెంచుకున్నారని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. సోమవారం రాత్రి ఇక్కడ జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన సుదీర్ఘంగా, ఆవేశంగా ప్రసంగించారు. కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ జగన్ ఎవరైనా ఏదైనా అంటే ఊరుకోరట.కొట్టు సత్యనారాయణకు కొవ్వు ఎక్కువ పట్టేసింది. కొట్టుకోట, జగన్ అవినీతి సామ్రాజ్యం రెండో పోతాయి. ప్రజల కష్టాల్లో ఉంటే దగ్గరుండి ఆదుకునే వ్యక్తి. బొలిశెట్టి జనసేనకు బాహుబలి. కొట్టు ఏ విధంగా సరిపోతాడు. తాడేపల్లిగూడెంలో బోలెడు టాక్స్ లు కట్టి కేటాక్స్ ఎలా కట్టగలరు. కొట్టుకు నేను ఒకటే చెబుతున్నా నీకు నీ కుటుంబ సభ్యులకు మేము కేటాక్స్ అంటే కూటమి టాక్స్ విధిస్తాం. అవినీతి చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టేది లేదు. ఎస్సీ విద్యార్థులకు 27 పథకాలు తొలగించారు. అంబేద్కర్ విదేశీ విద్యను తొలగించారు. శారదా గ్రంథాలయం, జీవి మాల్ దగ్గర కోటిన్నర, టీటీడీ టికెట్లు అమ్ముకున్నారు, ఏ నిర్మాణం చేపట్టాలన్న కేటాక్స్ కట్టాలి. ఏ లేఅవుటు వెయ్యాలన్న 30 లక్షలు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తానన్నాడు జగన్. ఒక్కొక్క ఉద్యోగికి ప్రభుత్వం తరఫున లక్షన్నర ఇవ్వవలసి ఉంది. సిపిఎస్ రద్దు లేదు, 40 వేల కోట్లు ఇసుక మీద మద్యం మీద ప్రభుత్వం తీసుకున్నారు. సలహాదారులకు 680 కోట్ల రూపాయలు జగన్ ప్రభుత్వం చెల్లిస్తుంది. భవన నిర్మాణ కార్మికుల మూల నిధి నుండి ప్రభుత్వం సొమ్ము దోచేసింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధికి మీ మూల నిధి ఎవరో తీసుకోకుండా చర్యలు తీసుకుంటాం. నేను సైతం కోటి రూపాయలు విరాళం అందిస్తున్న. రవాణా రంగానికి మోటారు వాహన కార్మికులకు వ్యాపారస్తులకు గ్రీన్ టాక్స్ తగ్గించే ఏర్పాటు చర్యలు తీసుకుంటాను. మిలటరీ కార్మికులకు, యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తాం ఆదుకుంటాం. తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు గ్రామంలో ఎమ్మెల్సీ తన దగ్గర దళిత డ్రైవర్ని డోర్ డెలివరీ చేస్తే చర్యలు లేవు. శ్రీశైలం మల్లికార్జున స్వామి కి గత రెండు పర్యాయాలుగా మహా కుంభాభిషేకాలు చేయలేదు. జగన్ పోతాడని మీరు చెయ్యలేదు కానీ మీరు చేయకపోవడం వల్ల మీరే పతనమవుతున్నారు. ఒంటిమిట్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొనవలసిన దేవాదాయ శాఖ మంత్రి బదులు ఇసుక దోసె పెద్దిరెడ్డి హాజరు కావడం విడ్డూరం. భీమవరంలో బ్రాహ్మణుడి ఎగ్జాపువేతాన్ని పీకేశారు ఈ వైసీపీ నాయకులు. మనల్ని ప్రభుత్వ నేతలు దోపిడీ చేస్తుంటే మనకు మనమే ధైర్యంతో పోరాడాలి. చంద్రబాబు జైల్లో ఉంటే తోడు అండ నిలబడింది జనసేన పవన్ కళ్యాణ్ మాత్రమే. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం వస్తుంది. కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా ఎవరికైనా కష్టం వస్తే వారి వద్దకు నేను వస్తా. ఏ కులాల వారైనా ఇబ్బందులతో పాలైనప్పుడు నేను వారితో అండగా ఉన్న. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి మనల్ని మోసం చేయడానికి ముందుకు వస్తున్నాడు జగన్. ప్రతి చేనుకి నీరు ప్రతి చేతికి పని. మెగా డిఎస్సి ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తాం. మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందిస్తాం. 18 వేల రూపాయలు ప్రతి మహిళకు అందిస్తాం. ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తాం. అన్నా క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లో కూడా పెడతాం. 36 నుంచి 24 చేసిన బీసీ రిజర్వేషన్ను తిరిగి 36 శాతానికి పెంచుతాం. మరో 13 రోజుల్లో ఎన్నికలు రానున్నాయి అందరూ సంసిద్ధంగా ఉండండి మోసపూరిత మాటలు వినకండి. మామూలు మెజారిటీ కాదు అద్భుతమైన మెజారిటీని బొలిశెట్టికి శ్రీనివాస్ వర్మకు అందించండి.

ఈ సభలో తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, నరసాపురం పార్లమెంటు కూటమి అభ్యర్థి శ్రీనివాస్ వర్మ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన నియోజకవర్గం పట్టణ అధ్యక్షులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉండి మాజీ శాసనసభ్యులు మంతెన రామరాజు హాజరయ్యారు

ఏలూరు జిల్లా ఎన్నికల బరిలో 99 మంది

పార్లమెంటుకు 13 మంది, 7అసెంబ్లీ నియోజక వర్గాలకు 86 మంది పోటీ
స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ
జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వెల్లడి

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి, 7అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎన్నికల్లో మొత్తం 99 అభ్యర్థులు పోటీలో ఉన్నరాని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం తుది నామినేషన్ల వివరాలను పత్రికాముఖంగాకలెక్టర్తెలియజేసారు. ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గంలో మొత్తం 17 నామినేషన్లు దాఖలు కాగా 4 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందని,13నామినేషన్లు వేలిడ్‌నామినేషన్లుగా గుర్తించామన్నారు.నామినేషన్లు ఎవరూ ఉపసంహరణ చేయని కారణంగా తుది జాబితాలో 13 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీ తుది జాబితాలో ఉన్నారన్నారు.అదే విధంగాజిల్లాలోని7అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉపసంహరణలు అనంతరం 86 మంది అభ్యర్థులు తుది జాబితాలో ఉన్నారన్నారు. ఉంగుటూరు నియోగాజక వర్గంలో 12 మంది, దెందులూరులో15,ఏలూరులో 14, పోలవరంలో 12, చింతలపూడిలో 8, నూజివీడులో 10, కైకలూరులో 15 మంది తుది జాబితాలో ఉన్నారన్నారు.ఈ వొక్క నియోజకవర్గంలో నోటాతో కలిపి మొత్తం అభ్యర్థులసంఖ్య16కన్నాఎక్కువ లేని కారణంగా ఒక్క ఇవి యం (బ్యాలెట్ యూనిట్)సరిపోతుంద న్నారు. ఒకొక్క పోలింగ్ స్టేషన్‌కు ఒకపోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిబ్బంది విధుల కేటాయింపులో రెండవ విడత ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల సాధారణపరిశీలకులు సమక్షంలో సోమవారం ప్రక్రియ పూర్తి అయిందన్నారురెండవవిడత ర్యాండమైజేషన్ లో నియోజకవర్గాల వారీగా ఒకొక్క పోలింగ్ కేంద్రంలోని మొత్తం సిబ్బంది కేటాయింపు ఉంటుందని,మూడవవిడత ర్యాండమైజేషన్ త్వరలో నిర్వహించడం జరుగుతుందని అందులో పోలింగ్ కేంద్రం కు కేటాయింపు వుంటుందన్నారు.

పోలింగ్ ప్రక్రియకు కేటాయించిన సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో 18వేల 465 మంది పోస్టల్ బ్యాలెట్‌ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వీరిలో 12 వేల 480 మంది పోలింగ్ ప్రక్రియ విధులు కేటాయించిన సిబ్బంది, అత్యవసర సేవలకు సంబందించిన 2134 మంది సిబ్బంది ఉన్నారన్నారు. ఏలూరు జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉంది, ఇతర జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది 3239 మంది ఉన్నారని, వీరందరికి మే, 4 మరియు 5 తేదీలలోపోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు.వీరు కాక "హోమ్ ఓటింగ్" విధానం ద్వారా జిల్లాలో 4,500 మందిని గుర్తించామని అయితే వారిలో 917 మంది కదలలేని పరిస్థితులలో ఉన్న వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఇంటికి వెళ్లి వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సుముఖత వ్యక్తం చేయగా అందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. హోమ్ వోటింగ్ విధానంలో సెక్టోరల్ ఆఫీస్, మైక్రో అబ్జర్వర్,పోలింగ్ బూత్ అధికారి, ఆర్మ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్ ఉంటారని, వోటింగ్ విధానం పూర్తి సీక్రెట్‌గా జరిగేందుకుచర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ఇంతవరకు 14. 09 కోట్ల రూపాయల విలువైన నగదు, వస్తువులు సీజ్ చేయడం జరిగిందని, వీటిలో 2. 20 కోట్లు నగదు, 1. 63 కోట్ల రూపాయల విలువైన మద్యం,10.30 కోట్ల రూపాయల విలువైన బంగారం,ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందన్నారు.సీజ్ చేసిన వాటికి సంబంధించి సరైన ఆధారాలు సమర్పించిన వారికి 24 గంటలలోగా వారినగదు, వస్తువులను అప్పగిం చడం జరుగుతున్నదన్నారు.ఎన్నికలకు సంబంధించి ఇంతవరకు2343 అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. .

సి- విజిల్ ద్వారా జిల్లాలో వివిధ అంశాలపై 459 ఫిర్యాదులు అందాయని, వాటిని 100 నిముషాలలోగా పరిష్కరించడం జరిగిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు 3 సార్లు తమ నేర చరిత్ర వివరాలు తెలియజేయాలి: జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులు తమకు సంబందించిన నేర చరిత్రకు సంబందించిన సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పోలింగ్ తేదీ లోగా మూడు సార్లు ప్రచురించాలన్నారు. మొదటి విడత మే, 3 వ తేదీలోగా, రెండవ ప్రచురణ మే, 4 నుండి 7వ తేదీలోగా, మూడవ విడత ప్రచురణ మే, 8 వ తేదీ నుండి 11వ తేదీలోగా చేయాలన్నారు. పోటీ లో ఉన్న అభ్యర్థులతో ఈనెల 30వ తేదీన పార్లమెంట్, అసెంబ్లీ రిటర్నింగ్ అధికారులు సమావేశాలు నిర్వహించి ఎన్నికల సంఘము జారీచేసిన నియమనిబంధనలను తెలియజేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమితోనేసాధ్యం

తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు

నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రజలు ఉపయోగించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని సారవ, మొగల్తూరు మండలం ముత్యాలపల్లి,గదలవంపు గ్రామంలోకొవ్వలి రామ్మోహన్ నాయుడు ఓట్లను అభ్యర్థించారు. తెలుగుదేశం, బిజేపి, జనసేన పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మకు లకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొవ్వలి నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వంఅధికారంలోకి రాగానే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.అధిక పన్నులు, పన్నుల లేని సంక్షేమం, ప్రతి ప్రాంతంలో అభివృద్ధి అనే ప్రణాళిక తో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. అప్పులు, పన్నులతో ఇచ్చేది సంక్షేమం కాదని, సంపద సృష్టితో సంక్షేమం ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెరగవన్నారు. ఎలాంటి పన్నులు పెంచటం జరగదని అన్నారు. పోలీసులకు జీతాలు, పీఆర్సీ రావాలంటే కూటమి ప్రభుత్వమే రావాలన్నారు. కూటమి వస్తేనే ఉద్యోగస్తులకు భవిష్యత్తు, రైతులకు భరోసా ఉంటుందని అన్నారు. వచ్చే ఐదేళ్లలో చేసే అభివృద్ధిపై కూటమి మేనిఫెస్టో ఉంటుందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు, ప్రజల వ్యక్తిగత జీవితాల్లో మార్పు తెచ్చేలా ఒక్కో పథకం, కార్యక్రమం ఉంటుందన్నారు. రాష్ట్రంలో అరాచక, విధ్వంసక దోపిడీలకు కారణం అయిన జగన్ ప్రభుత్వానికిఇదే ఆఖరి ఛాన్స్ కావాలని అన్నారు. ప్రజలకు మంచి చేయడం టిడిపి, జనసేన, బీజేపీ నాయకత్వంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తెదేపా అధినేత చంద్రబాబు తీసుకున్నారని, ప్రధాని మోడీ, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ల సహకారంతో ప్రజారంజక పాలనను అందిస్తారని అన్నారు. పలు ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలతో నాయుడు మాట్లాడారు.

తాడేపల్లిగూడెం ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు ..ఆర్వో కె.చెన్నయ్య

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : మే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా 62-తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుండి 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె. చెన్నయ్య ఓ ప్రకటంలో తెలిపారు. ఈనెల 18వ తేదీ నుండి 25 వతేదీ వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది అన్నారు. 26వ తేదీన జరిగిన నామినేషన్ల పరిశీలనలో వివిధ కారణాల వల్ల 7మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించబడగా13 మంది అభ్యర్థులను ఆమోదించడం జరిగిందన్నారు. ఉపసంహరణసమయానికిఎవ్వరూ ఉపసంహరణలు తీసుకోకపోవడంతో 62-తాడేపల్లిగూడెంఅసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు ఉన్నారని ఆర్వో కె. చెన్నయ్య తెలిపారు.

సామాజిక పెన్షనర్లు సచివాలయానికి రావద్దు

ఆధార్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు నేరుగా డిబిటి ద్వారా పింఛన్ చెల్లింపు..
దివ్యాంగులు, తీవ్రమైన వ్యాధులు కేటగిరి కింద వారికి ఇంటి దగ్గరే పంపిణీ

ఏలూరు, మేజర్ న్యూస్ : మే నెల సామాజిక పెన్షన్ల కోసం ఏ ఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి రానవసరం లేదని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. మే నెల సామాజిక పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 2,69,886 మంది పెన్షన్ దారులకు రూ. 80.63 కోట్లు రెండు విధానాల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో ఒకటి పింఛన్ దారుని ఆధార్ కార్డుకు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు నేరుగా డిబిటి ద్వారా జమచేయబడుతుందన్నారు. ఈ విధంగా 2,05,548 మందికి రూ. 61.67కోట్లు నగదు జమచేయబడుతుందన్నారు. ఇది ఆధార్ కార్డుకు బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన అందరు పింఛన్ దారులకు వర్తింస్తుందన్నారు. అదే విధంగా డిబిటి ద్వారా కవర్ చేయబడని మిగిలిన లబ్దిదారులు 64,338 మందికి రూ. 18.96 లక్షలు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ చేయబడుతుందన్నారు. దివ్యాంగులు, తీవ్రమైన వ్యాధులు కేటగిరి కింద పింఛన్లు వారికి ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మంచంపట్టి వీల్ చైర్ కి పరిమితమైన వారు మరియు సైనిక సంక్షేమ పెన్షన్లు పొందుతున్న యుద్ధ అనుభవజ్ఞుల వృద్ధ వితంతువులకు మానవతా ధృక్పథంతోతప్పనిసరిగా వారి ఇంటివద్దకే అందజేయబడతాయని స్పష్టం చేశారు. ఈదృష్ట్యా ఏఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి రానవసరం లేదన్నారు. ఎవరికి బ్యాంకు అక్కౌంటికి జమచేయబడుతుంది, ఎవరికి డోర్ టు డోర్ చేయబడుతుందనే వివరాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అదే విధంగా హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. మే మొదటి తేదీనే సుమారు 77.5శాతం మందికి డిబిటి ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 22.5 శాతం మందికి నేరుగా వారి ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ జరుగుతుందన్నారు. బ్యాంకు ఖాతాలకు జమచేయబడిన మొత్తాల్లో రిజక్ట్ అయిన వాటికి మళ్లీ డోర్ టు డోర్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పెన్షన్ కోసం బ్యాంకుల వద్ద వేచినుండనవసరం లేదని ఆయన సూచిస్తూ ఎప్పుడు అవసరమో అప్పుడు బ్యాంకు నుండి సదరు సొమ్ము తీసుకోవచ్చన్నారు. పెన్షన్లు పంపిణీచేసేటప్పుడు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడివుండాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు.

దెందులూరుకు 15 మంది పోటీ

- రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి

దెందులూరు/ఏలూరు,మేజర్‌న్యూస్ : దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 15మందిఅభ్యర్థులు ఎన్నికల నందు పోటీలో ఉన్నారని జిల్లా జాయింట్ కలెక్టర్, దెందులూరు రిటర్నింగ్అధికారి బి.లావణ్య వేణతెలిపారు.నామినేషన్లు ఉపసంహరణ చివరిరోజైన సోమవారం దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్‌వేసినఏఒక్కరూ ఉపసంహరణ చేసుకోలేదని,15మందిఅభ్యర్థులుపోటీలో ఉన్నారన్నారు. వారిలో 1. అబ్బయ్య చౌదరి కొఠారు(వైఎస్ఆర్ పార్టీ), 2. ఆలపాటి నరసింహమూర్తి(ఐఎన్ సి), 3. చింతమనేని ప్రభాకర్(టిడిపి), 4. నేతల రమేష్ బాబు(బహుజన సమాజ్ పార్టీ), 5. చిలుకూరి ప్రభాకరరావు(జాతీయ జనసేన పార్టీ), 6. ప్రసాదు ఆముదాలపల్లి (పిరమిడ్ పార్టీఆఫ్ ఇండియా), 7. అశోక్ చౌదరి(స్వతంత్ర అభ్యర్థి), 8. అలగ రవికుమార్(స్వతంత్ర అభ్యర్థి), 9. కొనకళ్ళ శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి), 10. చెరుకూరి శ్రీరామమూర్తి(స్వతంత్ర అభ్యర్థి), 11. శివనాగరామ వరప్రసాద్ పెరిశెట్టి(స్వతంత్ర అభ్యర్థి), 12. నూతి నాగరాజు(స్వతంత్ర అభ్యర్థి), 13. నూతి రవీంద్ర (స్వతంత్ర అభ్యర్థి),14.పచ్చిగోళ్లజాన్ ధర్మరాజు (స్వతంత్ర అభ్యర్థి), 15. పల్లి రమేష్ (స్వతంత్ర అభ్యర్థి) పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది విధులు నిర్వర్తించే జిల్లాలో ఓటువుండి ఇంకా ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ ఫారం-12 ధరఖాస్తు చేసుకోవల్సివున్నట్లయితే మే 1వతేదీ వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవల్సిందిగా ఆమె తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు మేశ్రమ్ గౌరవ్ మధుకర్ దెందులూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్నిసందర్శించి వ్యయ రిజిష్టర్లను పరిశీలించినట్లు రిటర్నింగ్ అధికారి బి. లావణ్యవేణి తెలిపారు.

నర్సాపురం పార్లమెంటుకు 21 మంది, 7 అసెంబ్లీ స్థానాలకు 99 మంది పోటి

భీమవరం, మేజర్ న్యూస్: ఏప్రిల్ 18న నామినేషన్లు ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ఏప్రిల్ 25వ తేదీ నామినేషన్లు గడువు పూర్తి అయ్యే నాటికి నరసాపురం పార్లమెంటరీ నియోజవర్గానికి 27 మంది అభ్యర్థులు 39 సెట్లు నామినేషన్లను దాఖలు చేయగా, ఏప్రిల్ 26న నామినేషన్లు స్క్రూటిని అనంతరం ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. 21 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించడం జరిగింది. ఏప్రిల్ 29న జరిగిన నామినేషన్ల ఉపసంహరణలో ఎవరు ఉపసంహరించు కోనందున 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.అలాగే జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 122 మంది అభ్యర్థులు 206 సెట్స్ నామినేషన్లను దాఖలు చేయగా, ఏప్రిల్ 26వ తేదీన నిర్వహించిన నామినేషన్ల స్క్రూటీనీలో 23 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. 99 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించడం జరిగింది. ఏప్రిల్ 29న జరిగిన నామినేషన్ల ఉపసంహరణలో 10 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా 89 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

నరసాపురం పార్లమెంటరీ స్థానానికి 21 మంది పోటి

1) ఉమా బాల గూడూరి, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ.
2) భూపతిరాజు శ్రీనివాస వర్మ, భారతీయ జనతా పార్టీ,
3) బ్రహ్మానంద రావు నాయుడు కొర్లపాటి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, 4) సిర్రా రాజు, బహుజన్ సమాజ్ పార్టీ
5) ఓలేటి నాగేంద్ర కృష్ణ, జై భీంరావ్ భారత్ పార్టీ.
6) పూర్ణిమ గంజి, రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (ఎ),
7) లీలా రామ నరేంద్ర మన్నె, పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా.
8) అడబాల శివ, స్వతంత్ర అభ్యర్థి
9)!అద్దేపల్లి వీర వెంకట సుబ్బారావు స్వతంత్ర అభ్యర్థి.10) ఆది నారాయణ దుప్పనపూడి స్వతంత్ర అభ్యర్థి.11) ఆనంద్ చందులాల్ జాస్తి స్వతంత్ర అభ్యర్థి.12) ఉందుర్తి ప్రసన్న కుమార్, స్వతంత్ర అభ్యర్థి.
13) కేత శ్రీను, స్వతంత్ర అభ్యర్థి.
14) గేదెల లక్ష్మణ రావు, స్వతంత్ర అభ్యర్థి.
15) గొట్టుముక్కల శివాజీ, స్వతంత్ర అభ్యర్థి
16) నల్లి రాజేష్, స్వతంత్ర అభ్యర్థి
17) బలగం నాయకర్, స్వతంత్ర అభ్యర్థి
18) మేడపాటి వరహాల రెడ్డి అలియాస్ వెంకట వరహాల రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి 19) రామ దుర్గాప్రసాద్ తోలేటి, స్వతంత్ర అభ్యర్థి
20) రుక్మిణి, స్వతంత్ర అభ్యర్థి.
21) శేఖర్ బాబు దొర బాబు అద్దంకి, స్వతంత్ర అభ్యర్థి

ఆచంట నియోజకవర్గంలో -9మంది. పాలకొల్లు నియోజకవర్గంలో - 15 మంది. నరసాపురం నియోజకవర్గంలో - 11 మంది భీమవరం నియోజకవర్గంలో- 15 మంది.ఉండి నియోజకవర్గంలో - 13 మంది. తణుకు నియోజకవర్గంలో - 13 మంది. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో - 13మంది పోటీలో ఉన్నారు.

సరిపల్లిలో ముదునూరి ఇంటింట ప్రచారం

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలం లోని సరిపల్లి గ్రామంలో సోమవారం వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు "ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంనిర్వహించారు. ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి మరొకసారి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించానని, మరికొన్ని పనులు పురోగతిలో ఉన్నాయ ని వాటన్నింటినీ పూర్తి చేసేందుకు మరొకసారి అవకాశం ఇవ్వాలని ముదునూరి కోరారు. ఎంపిటిసి చిన్నం వెంకట్రావు, వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గమిడి మధుబాబు, పలువురు ప్రజాప్రతినిదులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

25వ వార్డులో మనకోసం మన నాయకర్

నరసాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని 25వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ వారి కుటుంబ సభ్యులు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ(చిన్న) జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, బొమ్మిడి సూర్యకుమారి, పోలిశెట్టి నళిని, భారతి సురేష్, పులపర్తి వెంకటేశ్వరరావు, పులపర్తి శ్రీధర్,పాల్గొన్నారు.

రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

ఏలూరు, మేజర్ న్యూస్: సాధారణ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ రామన్,సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు.ఏలూరు జిల్లా పరిధిలోని 1751 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించామని అన్నారు.ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా ఎన్నికల సిబ్బందిని కేటాయించామని తెలిపారు. 1926 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1926 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 6689 ఇతర పోలింగ్ సిబ్బంది కలిపి మొత్తం 10,541 మందిని 7అసెంబ్లీ నియోజకవర్గాలవారీగాకేటాయించామని అన్నారు. ఎన్నికల విధులపై వీరికి త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడుతుందని, ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్నిచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని బూత్‌ల వారీగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో డిఆర్ఓ డి.పుష్పమణి, డిఇఓఎస్.అబ్రహాం, ఎన్ఐసి అధికారి శర్మ, కలెక్టరేట్ ఏవో కె.కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ఫిష్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యం మజ్జిగ పంపిణీ

ముదినేపల్లి , మేజర్ న్యూస్ : మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముదినేపల్లి సెంటర్ లో శ్రీ విజయలక్ష్మి ఫిష్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యం మజ్జిగ పంపిణీ చలివేంద్రం ఏర్పాటు చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతిరోజు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఈ విధంగా క్రమం తప్పకుండా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ పై స్థానికులు మజ్జిగ దాతలను అభినందిస్తున్నారు.

కూటమి అభ్యర్థులకు విజయం చేకూర్చండి

కలిదిండి,మేజర్న్యూస్: కలిదిండి మండలం చినతాడినాడగ్రామంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ అగ్నికుల క్షత్రియ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ వారి ఎన్నికల గుర్తు "కమలం" అలాగే ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ వారి ఎన్నికల గుర్తు "సైకిల్" "వీరి ఇరువురి విజయాన్ని కాంక్షిస్తూ చినతాడినాడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎన్ డి ఏ ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను అందరికీ పంచి ఓట్లను అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు, మాజీ డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ అధ్యక్షులు సంగాని గంగాధరరావు, మోకా వెంకటేశ్వరరావు, సింగిడిమిల్లి శ్రీనివాసరావు,అగ్నికుల క్షత్రియ నాయకులు కొల్లాటి మార్రాజు, కొల్లాటి గోపాల రాజు, వాటాల దశరథ, తిరుమల శెట్టి మణి, కొల్లాటి సత్యనారాయణ వాటాల దశరథ, పాల్గొన్నారు

బాధితులకి ఆర్థిక సహకారం

మొగల్తూరు,మేజర్ న్యూస్: మొగల్తూరు మండలం కాళీపట్నం తూర్పు గ్రామనికి చెందిన జొన్నల యేసు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలిసిన నర్సాపురం కాపు జేఏసీ సభ్యులు 17,000/- రూపాయల నగదు, 75 కేజీల బియ్యం ను వారి కుటుంబానికి సోమవారం సహకారం అందించారు.ఈ కార్యక్రమం లో నర్సాపురం కాపు జే ఏ సి కన్వీనర్ దేవిరెడ్డి ధర్మారావు, పట్టణ అధ్యక్షులు పులపర్తి సురేష్ , మొగల్తూరు మండల అధ్యక్షులు కొప్పినీడి యేసు, ఇంటి ప్రభాకర్, తణుకుల బాబు రాజేంద్రప్రసాద్, రంగిశెట్టి శ్రీరాములు, తిరుమల రాంబాబు , అడపా వంశీ , యడ్లపల్లి మోహన్,యడ్లపల్లి సోనీ ,అకన వాసు, ఉప్పులూరి శ్రీనివాస్, చిక్కం రామకృష్ణారావు పాల్గొన్నారు.

కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల జీతాలు చెల్లించాలి

వేలేరుపాడు, మేజర్ న్యూస్ : మండలంలోని మేడే పల్లి, కోయిదా విద్యుత్ ఫీడర్ లలో గత కొన్ని సంవత్సరాలుగా జూనియర్ లైన్ మెన్ లుగా విధులు నిర్వర్తిస్తున్న ఏపీఈపీడీ సీఎల్ కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సోమవారం మీడియా ప్రతినిధుల ఎదుట ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. 2017 సంవత్సరంలో విధుల్లో చేరిన తమకు 2023 మార్చ్ నుండి జీతాలు నిలిపి వేశారని అవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా కానీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.సకాలంలో జీతభత్యాలు అందక పోవడంతో తమ కుటుంబాల పోషణ కష్ట తర మైందని అన్నారు.

40 మంది వాలంటీర్ల రాజీనామా : ఆళ్లనానికి మద్దతు

ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు 18డివిజన్,39,40వ సచివాలయం పరిధిలో40 మంది వాలంటీర్‌లుస్వచ్ఛంద రాజీ నామా సి.ఎమ్.జగన్ మోహనరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాకి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇనపకుర్తి కేదారిశ్వరి జగదీష్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పాత పెద్దిరాజు పాల్గొన్నారు.

19 మంది వాలంటీర్లు రాజీనామా

ఏలూరు,మేజర్న్యూస్: 19వడివిజన్ వెంకటాపురం 5 సచివాలయంలో 19మంది వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా చేసిఎమ్.ఎల్.ఏ.క్యాంప్ కార్యాలయంలోమాజీఉప ముఖ్యమంత్రి ఆళ్ల నానిని కలసి సి.ఎమ్. జగన్ మోహన్ రెడ్డి , ఆళ్ల నానికి మద్దతూ తెలిపారు. ఆళ్ల నాని వారి నిర్ణయాన్ని ప్రశం శించారు. రానున్న జగనన్న ప్రభుత్వంలో మంచి భవిష్యత్తు వాలంటీర్లకుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్తమంలో కార్పొరేటర్‌యర్రంశెట్టి నాగబాబు, జీపుల సోమయ్య, కంది రంగబాబు పాల్గొన్నారు.

16 మంది అభ్యర్థులు నామినేషన్

పాలకొల్లు,మేజర్న్యూస్: పాలకొల్లు అసెంబ్లీకి పోటీ చేసేందుకు 16 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు, సోమవారం ఉప సంహరణలో ఒకరు పోటీ నుండి వైదొలగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారాయణరెడ్డి తెలిపారు, ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని భద్రత కట్టు దిట్టం చేసినట్లు చెప్పారు, ప్రతి ఇంటికి సచివాలయం నుండి ఉద్యోగులు వచ్చి ఓటర్ స్లిప్పులను అందజేస్తారని, ఎన్నికలు జరిగే కేంద్రానికి 100 మీటర్ల దూరంలో బూత్లు ఉండాలని, పోల్‌ఆక్టివిటీ డాష్ బోర్డు ద్వారా రెండు గంటలకు ఓసారి పోలింగ్ పురుషులు, స్త్రీలు ఎంత శాతం పోలయ్యాయో తెలుపుతామన్నారు,

కామినేని మోసపూరిత హామీలు నమ్మవద్దు

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, అసెంబ్లీ అభ్యర్థి నాగేశ్వరరావు, పార్లమెంటరీఅభ్యర్థి కారుమరి సునీల్

కైకలూరు, మేజర్న్యూస్: కైకలూరు వైసిపి పార్టీ కార్యాలయం నుండి తాలూకా సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు వందలాదిమంది ఈ బైక్ ర్యాలీలో పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపారు. సీతారామ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం నాతో పని చేయించు కుని నన్ను మోసం చేసారని, ఈ కామినేని శ్రీనివాస్ పేదింట్లమ్మ తల్లి సాక్షిగా ఎమ్మెల్సీ ఇస్తానని మోసం చెయ్యడమే కాకుండా కొల్లేరు ను అభివృద్ధి చేస్తానని ఆనాడే మాట తప్పారు. కేవలం వారి సామాజిక వర్గం వారికి తప్ప మిగతా వర్గాల వారికి చేసినది ఏమి లేదు. ఈ రోజు మాయ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని, నాకు జరిగిన అన్యాయం మీకు కూడా జరగ కుండా ఉండండి. ప్రతి పేద బడుగు బలహీన వర్గాల వారికి మేలు చేసే విధంగా అనేక సంక్షేమ పథకాలను అందించిన మన జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించాలని తెలియజేశారు. బివి రావు మాట్లాడుతూ జగన్ సంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతి లేకుండా అందించిన రియల్ హీరో అని కొనియాడారు. ఇక్కడ ప్రతి గడప గడపకు చేరిందా లేదా అని ప్రతి గడప గడపను సందర్శించిన డిఎన్ఆర్ రియల్ హీరో అన్నారు. అబ్దాల బాబు మోసాల బాబు ఈ కామినేని గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రత్యేక్షంగా ఈ రియల్ హీరోలను ఎదుర్కొనలేక రీల్ హీరో తో జత కలిసారని, ఎంతమంది జత కలిసిన జగన్ జనసముద్రాన్ని తట్టుకోలేరని తెలిపారు. వైసిపి అభ్యర్థి దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రతి పేద బడుగు బలహీన వర్గాలవారికి మేలు చేసే విధంగా మేనిపెస్టో ను ఒక పవిత్ర గ్రంధం గా భావించి గతంలో 99% అందించి మరల దైర్యంగా దమ్ముగా మేనిపెస్టో ను విడుదల చేసారని అన్నారు. ప్రతి గ్రామం నుంచి ఒక చక్కని కార్యచరణతో ప్రతి ఇంటికి మనం చేసిన మంచిని తెలుపుతూ మేనిపెస్టో గురుంచి వివరించి, ఈ ప్రతిపక్ష నాయుకులు సూపర్ సిక్స్, భవిష్యత్తు గ్యారంటీ అంటూ సాధ్యం కానీ పథకాలతో మరల మోసం చెయ్యడానికి మీ ముందుకు వస్తున్నారని తెలిపారు. గత 5 సంవత్సరాలలో ఒక నెల కూడా కనపడని ఈ కామినేని కి ఏమి తెలుసు, వీరికి తెలిసిందల్లా కులాలు వర్గాలు పేరుతో కుటుంబం లో అక్కకి, తమ్ముడికి, భార్యకి భర్తకి గొడవలు పెట్టడం. మెడ్ టెక్ లో భారీ అవినీతి కి పాల్పడి దోచుకున్న డబ్బుతో మనదగ్గర ఉన్నా నాయకులను లోబర్చుకోవటం తప్ప మన కైకలూరు కి గత మంత్రి గా ఉండి చెయ్యని అభివృద్ధి ఇప్పుడు పెద్దింట్లమ్మ తల్లి సాక్షిగా చేస్తాననడం ఇతని మోసపూరిత మాటలకూ నిదర్శనం, 5 సంవత్సరములో కనీసం 5 నెలలు కూడా అందుబాటులోని ఈ కామినేని మనకు అవసరమా? ఇలాంటి నాయకులను ఈ ఎన్నికలతో దూరంగా తరిమికొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రజా ఆశీర్వాద యాత్రలో డిఎన్ఆర్ ఎంపీ అభ్యర్థి సునీల్

ముదినేపల్లి ,మేజర్న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి 42వ రోజు ప్రజా ఆశీర్వాద యాత్రలో కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు , ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్ ఓటర్లను ఇంటింట కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. మండలంలోని చినపాలపర్రు , కోడూరు , పెదపాలపర్రు గ్రామ పంచాయితీలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంక్షేమ ఫలాలు పొందేందుకు అర్హత మాత్రమే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం ను చేసేందుకు అందరూ తమ ఓటును ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , వైస్ ఎంపీపీ రాసూరి రాధ , మండల పార్టీ అధ్యక్షులు మోట్రు ఏసుబాబు , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం వల్ల మాదిగలకు తీరని అన్యాయం

పెదవేగి, మేజర్న్యూస్ : ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో మాదిగలకు తీరని అన్యాయం జరుగుతోందని, వర్గీకరణ జరగాలంటే టీడీపీ అదికారంలోకి రావాలని ఏపీ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. మండల కేంద్రం పెదవేగిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా ఎస్సీ, నా ఎన్నీ అంటూ బీరాలు పలికే జగన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వర్గీకరణ విషయంలో నాలుక మడత పెట్టాడన్నారు. ఎన్నికల సమంలో చేసిన వాగ్దానాలు, ఇచ్చిన హామీలను మరిచి తాపల్లి ప్యాలెస్కో పరిమితమై ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టే వరణాలను వదిలి జగన్ జనం వంధ్యకు వచ్చి శ్రీరంగ నీతులు చెప బిన్నాడని, కానీ ఈ ఐదేళ్ళలో జన హితం కోసం చేసిన ఒక్క మంచి పని చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతున్నప్పటికీ సీఎంగా ఉన్న జగన్ ప్రభుత్వం తరుపున ఒక్క లాయల్ను కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని, అదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు లాయర్ల బృందాన్ని సంధించి మాదిగలకు అండగా నిలిచారని ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ, లీని మైనార్టీ, ఇలా కార్పొరేషన్లను ఏర్పాటు చేశాడు. కానీ నిదులు మాత్రం సమకూర్చలేదని ఆయన విచారం వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల్లో. టీడీపీతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే మండా కృష్ణ కాదిగ సూచనలతో రాష్ట్రంలో ఎన్టీయే కూటమికి మద్దతు తెలుపుతున్నామన ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంఆరడిస్ నాయకులు రెట్టి రాజు పందికి సుబ్బయ్య, వేజెండ్ల సుబ్బారావు. వనం నాగేశ్వరరావు, చెట్టి సుజనరావు, యర్రా నాగమల్లేశ్వరరావు, కొల్లూరి రాదుకృష్ణ బాలరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలలతో భిక్షాటన చేస్తున్న వారికి కౌన్సిలింగ్

ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు కొత్త బస్టాండ్ నందు బాలలతో భిక్షాటన చేయిస్తున్న ఇద్దరు తల్లులు, ఇద్దరు బాలలను, ఏలూరు జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సి.హెచ్.సూర్య చక్రవేణి గుర్తించారు. డిసిపియు, చైల్డ్ హెల్ప్ లైన్ టీమ్ ద్వారా వారి నుండి వివరములు స్వీకరించడం జరిగింది. వారు తెలంగాణ ప్రాంతం నుండి వచ్చి బిడ్డలకు ఆరోగ్యం సరిలేదని ఊరు వెళుతుండగా బ్యాగులు పోయినాయి కాబట్టి అంటూ భిక్షాటల్లో కొత్త వరవడి విధానంలో ఎక్కువ డబ్బుల్ని గుంజటానికి ప్రయత్నం చేస్తున్నారు.బాలలతో భిక్షాటన చేయించడం చట్ట రీత్యా నేరం అని అలాగే బాలల విద్య వలన కలిగే ప్రయోజనాలను గురించి బాలల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.

అలాగే బాలల తల్లిదండ్రులకు బాలలతో భిక్షాటన చేయిస్తే వారిని చట్ట రీత్యా కఠినంగా శిక్షిస్తాము అని హెచ్చరించడం జరిగింది.అలాగే ఎక్కడైనా బాలలతో భిక్షాటన చేయిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098 కి సమాచారం ఇవ్వాలని డాక్టర్స్ సూర్య చక్రవేణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సిబ్బంది డిసిపి సిబ్బంది రాజేష్ రాజ్ కుమార్, మాధవి,సునీత పాల్గొన్నారు.

కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు

కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్

కైకలూరు, మేజర్న్యూస్: తన కార్యకర్తలను ప్రజలను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి ఇబ్బందులు పెడుతున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టనని ఎన్డీయే కూటమి కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ హాట్ హాట్ గా డైలాగులు విసిరారు.సోమవారం ఉదయం కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ కి డాక్టర్ కామినేని శ్రీనివాస్ వెళ్లి అక్రమంగా ఇబ్బందులు గురి చేస్తున్న అధికారులను నిలదీశారు.తాను కైకలూరు నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ కి వచ్చి 20 సంవత్సరాలు దాటిందని, ఏ పార్టీకి అయినా కార్యకర్తలు ముఖ్యమన్నారు.నిన్నటి వరకు వైసిపి పార్టీలో పని చేసి, నాకు మద్దతు తెలిపిన ముదినేపల్లి మండలం వైవాక గ్రామ నాయకులు బోయిన రాంబాబు ని పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఇబ్బందులు పెట్టవలచిన అవసరం ఏమిటి అని పోలీస్ అధికారులను కామినేని శ్రీనివాస్ ప్రశ్నించారు.అసలు వినయ్ ఎవరు ప్రజలను బయపెట్టడానికి,వాళ్ళ బెదిరిపులకు భయపడే వారు నియోజకవర్గంలో ఎవరు లేరన్నారు. కూటమి అధికారం చేపట్టగానే నియోజకవర్గంలో వినయ్ అండ చూసుకొని ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఏ ఒక్కరిని వదలనని, మీ అందరికి తగ్గిన గుణపాఠం చేప్తానని సవాల్ చేశారు.ఇప్పటికైనా రౌడీయిజం చేస్తున్న వాళ్ళు జాగ్రత్త పడితే మంచిదని,లేదా కామినేని శ్రీనివాస్ విశ్వరూపం చూడాల్సి వస్తుందన్నారు. అధికారులు ఎవరైనా చట్టానికి, న్యాయానికి కాకుండా ఎమ్మెల్యేకి, వాళ్ళ కొడుకలకి పని చేస్తే రాబోయే రోజులలో మీరు కూడా బాధ్యత వహించాలని హుకుం జారీ చేశారు.ఈ సందర్భంగా బోయిన రాంబాబు మాట్లాడుతూ ప్రజల కోసం పని చేస్తున్న డాక్టర్ కామినేని శ్రీనివాస్ కి నేను మద్దతు తెలిపాను అని ఎమ్మెల్యే కొడుకు వినయ్ నాపైన కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ కు రావాలని పోలీస్ వారితో ఇబ్బందులు గురిచేస్తున్నారు అని, ఈ విషయం తెలిసిన వెంటనే నాకోసం పోలీస్ స్టేషన్ వచ్చి నాకు అండగా నిలబడిన శ్రీనివాస్ కి పార్టీ నాయకులుకు పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు ఏ ఇబ్బంది వచ్చిన తక్షణమే అండగా వుంటాను అని కామినేని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఏది ఏమైనా కామినేని పోలీస్ స్టేషన్ కి రావడం కార్యకర్తకు అండగా నిలబడటం కూటమిలోని నాయకులకు కార్యకర్తలకు కొండంత భరోసా ఇచ్చింది.

12వ వార్డ్‌లో వైసిపి పార్టీఎన్నికల ప్రచారం

పాలకొల్లు,మేజర్న్యూస్ : స్థానిక 12వ వార్డ్‌లో వైసిపి పార్టీ ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహిం చారు, పాలకొల్లు నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు, సతీమణి గుడాల మంగతయారు ,వొటర్‌లను కలిసి ఓట్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే పాలకొల్లును అభివృద్ధి పథంలో నడిపించి, ప్రధాన సమస్యలుగా ఉన్న దమ్మయపల్లి కోడు పూర్తి చేయడం, డంపింగ్ యార్డ్‌ను తీర్చిదిద్దడం, ఓపెన్ థియేటర్‌ను పూర్తిచేసి కలలకు పుట్టినిల్లు అయిన పాలకొల్లు కళాకారులకు అనువుగా ఉండే విధంగా త్వరితగతిన అందిస్తానని హామీ ఇచ్చారు, మరీ ముఖ్యంగా అన్ని సామాజిక వర్గాలకు చెందిన అక్కచెల్లెమ్మలకు అనేక నేస్తాలను అందిస్తామని జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసి అక్క చెల్లెలు రుణం తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషు బాబు , వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ, చేగొండి సూర్యప్రకాష్ ,పాలకొల్లు పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు , గుణ్ణం సురేష్ రాష్ట్ర మహిళా సెక్రటరీ మద్దా చంద్రకళ రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ కర్ర జయ సరిత తదితరులు పాల్గొన్నారు,

పెన్షన్ల పంపిణీ పై జిల్లా స్థాయి హెల్ప్ డెస్క్

ఫోన్ నెంబర్లు 9347448557, 6303512672

ఏలూరు,మేజర్ : పెన్షన్ల పంపిణీ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు డిఆర్‌డిఏ కార్యాలయంలో జిల్లా స్థాయి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు డిఆర్ డిఏ పిడి ఆర్ విజయ రాజు తెలిపారు.హెల్ప్ డెస్క్‌లో అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ ఎస్వీఎస్ భరద్వాజ్ ఫోన్ నెంబరు 9347448557, జూనియర్ అసిస్టెంట్ వి సత్యనారాయణ ఫోన్ నెంబర్ 6303512672 అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. పెన్షన్లు కు సంబంధించి సమాచారం కోసం హెల్ప్ డెస్క్ పనిచేస్తుందన్నారు.